టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్
అంతర్జాతీయ సమాచారపత్రం





నూతన యెరూషలేము ప్రపంచవ్యాప్త సంఘములు

పాస్టర్ టోనీ అలామో | అలామో క్రిస్టియన్ నేషన్ | సంచిక 22400

# దూతలు లైంగిక సంబంధాలను కలిగి ఉంటాయా?

**టోనీ అలామో**

"నరులు భూమిమీద విస్తరింప నారంభించిన తరువాత కుమార్తెలు వారికి పుట్టినప్పుడు, దేవుని కుమారులు (దేవుని దూతలు ఎప్పటికీ 'దేవుని కుమారులు' గా పిలువబడలేదు. దేవుని వాక్యం [క్రీస్తు]లో విశ్వసించేవారే దేవుని కుమారులు. ఈ పదబంధము సేతు కుమారులను సూచిస్తుంది. హేబేలు దేవునిని విశ్వసించినట్లు సేతు కూడా విశ్వసించాడు.[1]) నరుల కుమార్తెలు (ఈ కుమార్తెలు కయీను అనగా ఆదాము యొక్క అదైవిక కుమారుని సంతానము) చక్కని వారని చూచి వారందరిలో తమ మనస్సుకు నచ్చిన స్త్రీలను వివాహము చేసికొనిరి" (ఆదికాండము 6:1-2). దేవుని బిడ్డలు అదైవిక బిడ్డలను, అనగా దుష్టత్వపు బిడ్డలను వివాహము చేసుకోవటాన్ని దేవుడు నిషేదిస్తారు.[2]


పాస్టర్ టోనీ అలామో
1986లో తీసిన ఫొటో

దూతలకు జననావయవాలు ఉండవు.[3] మార్కు 12:25 లో యేసు అలాగున చెప్పారు. దూతలను "కుమారులుగా" దేవుడు ఎప్పటికీ పిలువలేదు.

"ఏలయనగా 'నీవు నా కుమారుడవు, నేను నేడు నిన్ను కనియున్నాను' అనియు, ఇదియుగాక, 'నేను ఆయనకు తండ్రినై యుందును, ఆయన నాకు కుమారుడై యుండును' అనియు ఆ దూతలలో ఎవనితోనైన ఎప్పుడైనను ఆయన (దేవుడు) చెప్పెనా? మరియు ఆయన భూలోకమునకు జ్యేష్టపుత్రుని (ఆయన "జ్యేష్ట" అని చెప్పారు, దానికర్థం దత్తతలో అనేకులైన ఇతరులుంటారు – మనం) మరల రప్పించినప్పుడు దేవుని దూతలందరు ఆయనకు (అద్వితీయకుమారుడైన యేసు) నమస్కారము చేయవలెనని చెప్పుచున్నాడు. 'తన దూతలను (ఆత్మలుగా) వాయువులుగాను, తన సేవకులను (పరిచారకులను) అగ్నిజ్వాలలుగాను చేసికొనువాడు' అని తన దూతలను గూర్చి చెప్పుచున్నాడు గాని తన కుమారుని గూర్చియైతే, 'దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచునది; నీ రాజదండము న్యాయార్థమయినది' … అయితే, 'నేను నీ శత్రువులను నీ పాదములకు పాదపీఠముగా చేయువరకు నా కుడిపార్శ్వమున కూర్చుండుము' అని దూతలలో ఎవనిని గూర్చియైన యెప్పుడైనను ఆయన (దేవుడు) చెప్పెనా? వీరందరూ రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి (మనం, దేవుని దత్తపుత్రులము) పరిచారము చేయుటకై పంపబడిన ఆత్మలైన దూతలు కారా?" (హెబ్రీయులకు 1:5-8, 13-14).

ఇప్పుడు, "దూతలకు లింగ అవయవాలు లేవనే" విషయానికి తిరిగి వెళ్తూ – మీకు తెలియాల్సిందేమిటంటే మనం కూడా పరలోకానికి వెళ్లినపుడు మనకి కూడా లింగ అవయవాలు ఉండవు. దేవదూతలు నరుల కుమార్తెల (మానవ స్త్రీలు)తో సంబంధం కల్గియున్నందు వలన మహాకాయుల వంటి జాతి ఉద్భవించిందని చెప్పే కొంతమంది అబద్ధ బోధకులను మీరు గుర్తించడానికి ఈ విషయాన్ని నేను మీకు బోధిస్తున్నాను. మరల చెప్పేదేమిటంటే, దేవుడు దూతలను "కుమారులు" గా ఎన్నటికీ పిలువలేదు. ఇది అబద్ధపు బోధ.

రెండవ కొరింథీ పత్రిక 6:14-18 మనకు చెప్తుంది, "మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? క్రీస్తునకు బెలియాలు (అపవాదియైన బయల్జెబేలు)తో ఏమి సంబంధము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయమునకు (మనకు) విగ్రహములతో ఏమి పొందిక? మనము జీవముగల దేవుని ఆలయమై యున్నాము; అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు. 'నేను వారిలో నివసించి సంచరింతును, నేను వారి దేవుడనై యుందును వారు నా ప్రజలై యుందురు. కావున మీరు వారి మధ్య నుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి; అపవిత్రమైన దానిని ముట్టకూడదని ప్రభువు చెప్పుచున్నాడు. మరియు నేను మిమ్మును చేర్చుకొందును; మీకు తండ్రినై యుందును, మీరు నాకు కుమారులును, కుమార్తెలునై యుందురు' అని (దూతలు కాదు) సర్వశక్తిగల ప్రభువు చెప్పుచున్నాడు."[4]

(తరువాయి 2వ పేజీలో)

1 ఆదికాం డము 4:25-26 2 నిర్గమకాండము 34:12-16, లేవియాకాండము 20:26, ద్వితియోపదేశకాండము 7:1-6, ఎజ్రా 9:1-2, 10-15, 10:10-11, నెహెమ్యా 13:23-27, మలాకీ 2:11, 1 కొరింథీయులకు 7:39, 2 కొరింథీయులకు 6:14-18, ఎఫెసీయులకు 5:11 3 మత్తయి సువార్త 22:29-30, మార్కు సువార్త 12:24-25, లూకా సువార్త 20:34-36 4 యిర్మీయా 31:31-34, 1 కొరింథీయులకు 6:19-20, ఎఫెసీయులకు 2:21-22, తీతుకు 2:11-14, హెబ్రీయులకు 8:8-12

## దూతలు లైంగిక సంబంధాలను కలిగి ఉంటాయా?

(1వ పేజీ నుండి)

"ఆ దినములలో నెఫీలులను వారు భూమిమీద నుండిరి; తరువాతను ఉండిరి (ఆ కాలం తర్వాత, నేడు కూడా). దేవుని కుమారులు (దూతలు కాదు – మరల, సేతు కుమారులు, ఇతను హేబేలనే దైవికమైన వ్యక్తికి భర్తీ,) నరుల కుమార్తెల (అదైవిక)తో పోయినప్పుడు, వారికి పిల్లలను కనిరి. పూర్వకాలమందు పేరుపొందిన (శారీరకంగా బలవంతులై అదైవికమైన మల్లయోధులు, ముష్టియోధులు, బరువులు ఎత్తే యోధులు, వారు) శూరులు వీరే. నరుల చెడుతనము (దూతలు కాదు, లేదా సగం-మానవులు సగం-దూతలు కాదు) భూమి మీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి…" (ఆదికాండము 6:4-5).

దూతలు ఎన్నటికీ దూతలను పెండ్లిచేసుకోరు (లేదా వాళ్లు మానవులను పెండ్లిచేసుకోరు) అని యేసు చాలా స్పష్టం చేశారు. పరలోకంలో, మనకు కాని లేదా దూతలకు కాని లింగ అవయవాలు ఉండవు, లేదా లైంగిక సంబంధ కోరికలు కూడా ఎటువంటివి ఉండవు. పరిశుద్ధాత్ముని సన్నిధి ఎంత శక్తివంతముగా ఉంటుందంటే మనమంతా పారవశ్యానికి మించిన స్థితిలో ఉంటాము.

మార్కు 12:18-25 చెప్తుంది, "పునరుత్థానము లేదని చెప్పెడి సద్దూకయ్యులు ఆయన (యేసు) వద్దకు వచ్చి, 'బోధకుడా, తన భార్య బ్రదికియుండగా ఒకడు పిల్లలు లేక చనిపోయిన యెడల వాని సహోదరుడు వాని భార్యను పెండ్లిచేసికొని (అతనికి ఇదివరకే భార్య ఉన్నా సరే) తన సహోదరునికి సంతానము కలుగజేయవలెనని మోషే మాకు వ్రాసి ఇచ్చెను.[5] ఏడుగురు సహోదరులుండిరి. మొదటివాడు ఒక స్త్రీని పెండ్లిచేసికొని సంతానము లేక చనిపోయెను గనుక రెండవ వాడు ఆమెను పెండ్లిచేసికొనెను, వాడును సంతానము లేక చనిపోయెను; అటువలెనే మూడవవాడును చనిపోయెను. ఇట్లు ఏడుగురును సంతానము లేకయే చనిపోయిరి. అందరి వెనుక ఆ స్త్రీయు చనిపోయెను. పున-

5 ఆదికాండము 38:8-11, ద్వితియోపదేశకాండము 25:5-6, రూతు 4:5, 10, మత్తయి సువార్త 22:24

## భారతదేశం

క్రీస్తులో ప్రియమైన సహోదరీ సహోదరులు,

మీ పరిచర్య పనిని బట్టి మేము చాలా ఆనందిస్తున్నాము. పాస్టర్ టోనీ అలామో గారు నిజంగా ఒక గొప్ప ప్రభావితమైన పరిచర్యా నాయకుడు. ఎందుకంటే దేవుని ఎరుగని క్షామ కాలంలో కూడా ఆయన పరిచర్య ఈ అంత్యదినాలలో అనేకమందిని క్రీస్తువైపుకు నడిపించింది.

అలామో వృక్షం యొక్క అనేక కొమ్మలలో మేమొకటని దయచేసి గుర్తుంచుకొండి. ఎందుకంటే, పాస్టరు గారు మా ఆత్మీయ తండ్రి. దయచేసి మా కోసం ప్రార్థించండి.

మీ జీవితాన్ని-మార్చే ప్రచురణల ద్వారా మేము అనేక జీవితాలను చీకటి నుండి నిత్యమైన వెలుగులోనికి ఈ సంవత్సరం త్రిప్పగలిగాము. బొబ్బిలంక గ్రామంలో మేము బాప్తిస్మ కార్యక్రమాన్ని, ఆరాధనను నిర్వహించాము.

అనేక సాక్ష్యాలను మేము అందుకున్నాము. సహోదరి జ్యోతిగారి సాక్ష్యాన్ని మీతో పంచుకోడానికి నేనిష్టపడుతున్నాను. మీ ప్రచురణ ద్వారా మన ప్రభువైన యేసుక్రీస్తు నామంలో గొప్ప రక్షణను ఆమె పొందుకుంది. మార్చి 5, 2015 న ఆమె తన ప్రసవం నిమిత్తము రాజమండ్రి నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లింది. అదే సమయంలో ఆమె పక్షవాతం మరియు తక్కువ రక్తపు పోటుతో బాధపడింది. మా సంఘ ప్రార్థనా సహకారంతో ఆమె తన ఎనిమిదవ నెలలో ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఆమె ఆసుపత్రిలో ఉన్నప్పుడు, తెలుగులో మీ ప్రచురణలను మరియు 'ది మెస్సీయా' పుస్తకాన్ని ఇంగ్లీషులో ఆమె చదివింది.

ప్రభువు చేత ఆమె స్వస్థపర్చబడింది! ఆమె కోమా స్థితిలో ఉన్నప్పుడు దేవుడు ఆమెను ముట్టారు. మన ప్రభువు నుండి గొప్ప శక్తిని ఆమె పొందుకుంది. యేసును తన స్వంత రక్షకునిగా ఆమె అంగీకరించింది. సెప్టెంబరు నెలలో వైద్యులు ఆమెకు ఓపెన్ హార్ట్ సర్జరీని చేశారు. ఇప్పుడు ఆమెకు మంచి ఆరోగ్యం ఉంది! మా ఆదివారపు ఆరాధనలో ఆమె తన సాక్ష్యాన్ని మాకు వివరించింది. ఫోటోలను చూడండి.

మేము మీ కోసం ప్రార్థిస్తున్నాము. మా గిరిజనుల మరియు గ్రామీణ సువార్త పరిచర్య కోసం దయచేసి ప్రార్థించండి మరియు సహకరించండి.

దేవుడు మిమ్మల్ని దీవించును గాక.

క్రీస్తులో మీ సహోదరుడు,

ఎస్.కె. ఆంధ్రప్రదేశ్, భారతదేశం



సహోదరి జ్యోతి ఆమె రక్షణ మరియు స్వస్థత సాక్ష్యాన్ని పంచుకుంటున్నపుడు

## కేమరూన్

ప్రియమైన పాస్టర్ టోనీ అలామో,

కృపయు, సమాధానము మీకును, మీ సంఘానికి ఉండును గాక. నేను బ్యుయేయా నగరంలోని కారాగారంలో ఇప్పటికి కొన్ని నెలల నుండి ఉంటున్నాను. ఆరు సంవత్సరాల కారాగార శిక్షను అనుభవిస్తున్నాను.

డా. అసోంబ ద్వారా నన్ను, నా సహ ఖైదులను చేరుకున్న మీ సాహిత్యాన్ని నేను వాళ్లతో కల్సి చదువుతున్నాను.

మీ క్రైస్తవ ప్రచురణలు మరియు పరిశుద్ధ గ్రంథాలు, ఇంగ్లీషు మరియు ఫ్రెంచ్ భాషలలో నాకు అవసరత ఉంది. మీ ప్రచురణలను కారాగారంలో ఉన్న 800 ఖైదులకు సువార్తీకరణ పరిచర్య నిమిత్తము ఉపయోగించాలని నేను కోరుకుంటున్నాను.

దేవునికి మహిమ కల్గును గాక.

ఎన్.కె. బ్యుయేయా, కేమరూన్

రుత్థానమందు వారిలో ఎవనికి ఆమె భార్యగా ఉండును? ఆమె ఆ యేడుగురికిని భార్య ఆయెను గదా' అని అడిగిరి. అందుకు యేసు, 'మీరు లేఖనములను గాని దేవుని శక్తిని గాని యెరుగక పోవుటవలననే పొరబడుచున్నారు. వారు మృతులలో నుండి లేచునప్పుడు పెండ్లి చేసికొనరు, పెండ్లికియ్యబడరు గాని పరలోకమందున్న దూతలవలె నుందురు.''' దూతలు లైంగిక క్రియాశీలతను కలిగిలేవు, కలిగి ఉండలేవు కూడా.

అందుకనే, పరలోకంలో, మనకు లేదా దూతలకు జననావయవాలు ఉండవు. దేవుడు దూతలన్నిటిని సృష్టించినపుడు, వారిలో వేటికీ లింగ అవయవాలు లేవు. అందుకనే వాళ్లు దూతలతో గాని నరుల కుమార్తెల (మానవ స్త్రీల) తో గాని లైంగిక సంబంధం కలిగి యుండలేదు. ఈ అబద్ధ బోధన చాలా దుష్టమైనది. అది సాతానుకు సంబంధించినది! శరీరులందరికి హవ్వ తల్లి, ఆదాము తండ్రి[6] అని పరిశుద్ధ గ్రంథం చెప్తుంది. ప్రజలు ఈ అబద్ధ బోధనను నమ్మడానికి నడపబడితే, మానవులందరూ ఆదాము హవ్వ నుండి వచ్చిన వారు కారని వాళ్లు నమ్ముతారు. వాళ్ళు ఆదాము ద్వారా వచ్చిన పాపమును కలిగిలేరు గనుక వాళ్లకు క్రీస్తు[7] అవసరము లేదని వాళ్లు అనుకుంటారు. అయితే, కొంతమంది విపరీత లైంగిక అపరిశుద్ధ ఆత్మలతో ఆవరించబడతారు. ఇవి మనుష్యుల ఆత్మలను నాశనం చేస్తాయి. యేసులో శక్తి తీసుకొని ఈ ఆత్మల మీద ఆధిపత్యం సంపాదించని మనుష్యులను, ఈ శక్తులు అపవిత్రం చేయగలవు.[8] సొలొమోను, తన వృద్ధ వయసులో, ఈ దుష్ట స్త్రీల చేత ప్రభావితమయ్యాడు. వీరు దేవుని విశ్వాసులు కారు.[9]

పరిశుద్ధ గ్రంథాన్ని చదవండి. శ్రద్ధతో పరిశీలించండి, అప్పుడే మీరు దేవుని చేత అంగీకరింపబడ్డ విశ్వాసి అవుతారు.[10] అయితే, మొదట మీరు క్రీస్తును పొందుకోవాలి. అప్పుడు క్రీస్తు యొక్క ఆత్మ ఆయన తండ్రితో కలిసి పరిశుద్ధాత్మునిగా మీలో నివశించి, శోధనలను అధిగమించి చివరి వరకు ప్రభువులో బలంగా నిలవడానికి మీకు శక్తి నిస్తారు. ఇప్పుడే దేవునికి ఈ

(తరువాయి 4వ పేజీలో)

**6** ఆదికాండము 3:20, 4:1–2, 25–26, 5:3–4, ద్వితియోపదేశకాండము 32:8, యెషయా 43:27, మలాకీ 2:10, అపొస్తలుల కార్యములు 17:25–26 **7** యోహాను సువార్త 3:16, 36, 10:7–11, 14:6, రోమీయులకు 3:23, 5:12–19, 11:32, 1 కొరింథీయులకు 15:21–22, గలతీయులకు 3:22, ఫిలిప్పీయులకు 2:8–11, హెబ్రీయులకు 2:9 **8** లూకా సువార్త 9:1–2, యోహాను సువార్త 14:12, 16:33, అపొస్తలుల కార్యములు 1:8, 1 థెస్సలొనీకయులకు 1:5, 2 తిమోతి 1:9, 1 యోహాను 4:4 **9** 1 రాజులు 11:1–11, నెహెమ్యా 13:23–27 **10** యెహోషువ 1:8, మత్తయి సువార్త 4:4, యోహాను సువార్త 8:31–32, ఎఫెసీయులకు 6:11–17, కొలొస్సయులకు 3:16, 2 థెస్సలొనీకయులకు 2:15, 2 తిమోతి 2:15, 3:14–17, 1 పేతురు 2:2

## రష్యా

హాలివుడ్ బౌల్వార్డ్ వద్ద మా సాక్ష్యమిచ్చే సంఘ సిబ్బంది ఆదివారం ప్రొద్దున్న ప్రచురణలను పంచుతున్నారు. రష్యా నుండి తన స్నేహితురాలితో హాలివుడ్ చూడటానికి వచ్చిన మేరి అనే యవ్వన క్రైస్తవ స్త్రీని వారు కలుసుకున్నారు. "సొదొమ మరియు గొమొఱ్ర" పత్రికను ఆమె అందుకుంది. మన సంఘానికి కూడా ఆహ్వానింపబడింది. "'ఇది నిత్యత్వ భద్రత' (ఒక్కసారి రక్షించబడితే ఎప్పటికీ రక్షించబడినట్లే) అనే తప్పుడు బోధకు సంబంధించినది కాదు కదా?" అని ఆమె అడిగింది. "అస్సలు కాదు", అని ఆమెకు జవాబివ్వబడింది. మేరి అంది, "నేను సినిమాలు చూడను, చెడు సంగీతాన్ని వినను, అందుకనే హాలివుడ్ వద్ద నేను అంతగా చేయాల్సిందేమి లేదు". మేరి వేరే చోట ప్రొద్దుటి సంఘ ఆరాధనకు వెళ్లింది, కాని అక్కడ చాలా నిర్వేదంగా ఉందని చెప్పింది. ఆమె ఇక్కడ అమెరికాలో ఉన్నప్పుడు నిజమైన క్రైస్తవులను కనుగొని, వారితో కలిసి ప్రభువులో ఒక దినాన్ని గడపాలని ఆమె ప్రభువుతో అన్నదని మాకు చెప్పింది.

మేరి ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే మా ఆరాధనకు వచ్చి రాత్రి 8 గంటలకు జరిగే ఆరాధనకు వరకు ఉండి, తిరిగి సోమవారం ఇంటికి ప్రయాణమయ్యే ముందు మా రాత్రి 8 గంటలకు జరిగే ఆరాధనకు వచ్చింది. రష్యా భాషలోని మా ప్రచురణలను, 'మెస్సీయా' పుస్తకాలను అక్కడ పంచడానికి తీసుకొని వెళ్లింది. తన అమెరికా పర్యటనలో మమ్మల్ని కలవటం నిజంగా అత్యంత ప్రాముఖ్యమైన అంశమని చెప్పింది.

ఇంటికి వెళ్లిన దగ్గర నుండి మేరి మాతో సంభాషణలో ఉంటూ ఇలా వ్రాసింది:

నేను ఇంకా మిమ్మల్ని మర్చిపోలేకపోతున్నాను. మీ గొప్ప సంఘాన్ని, అద్భుతమైన మనుషుల్ని గుర్తుచేసుకుంటున్నాను. ప్రతి యొక్కరికి నా అభిమానాన్ని తెలుపుతున్నాను! సంఘ ఆరాధనలను నేను మర్చిపోలేకపోతున్నాను. మీ అందరిని మరలా చూడాలని నేను కోరుకుంటున్నాను. మీ సందేశాలను అందుకోవటం నాకు నిజంగా సంతోషంగా ఉంది! దయచేసి, నాతో సంభాషించండి. దేవుడు మిమ్మల్ని ఎంతో అశీర్వదించును గాక! యేసుక్రీస్తుని కృప మీతో ఉండును గాక!
క్రీస్తులో మీ సహోదరి,
మేరీ — మాస్కో, రష్యా

## ఫిలిప్పైన్స్

(మా టాగలోగ్ అనువాదికుల్లో ఒకరి నుండి)

అనువదించడం సంపూర్తి అయిన సాహిత్య ప్రతులను మరియు మీ ఇతర ప్రచురణలను దయచేసి నాకు పంపండి. మాకు ఇంగ్లీష్ మరియు టాగలోగ్ రెండూ ఆమోదమే. నేను ఒక సంఘకాపరిని మరియు పరిచారకుడిని. టోనీ అలామో మినిస్ట్రీలో భాగస్వామిని ఎలా కాగలను?

పంచడానికి సువార్త ప్రచురణలను మేము అడగవచ్చని మాకు తెలియపర్చినందుకు మీకు వందనాలు. అందుకనే, మా సంఘం కోసం, మా చుట్టుపక్కల ప్రదేశాలలో పంచడానికి మొదటిగా అందుబాటులో ఉన్న ప్రచురణల యొక్క 150 ప్రతులను దయచేసి మాకు పంపండి. ఇది సంఘంలో మా పరిచర్యకు మరియు నశించినవారి మీద ప్రభావితమవుతుందని నేను ఆశిస్తున్నాను. ఈ సహకారాన్ని మాకు అందుబాటులో ఉంచినందుకు గాను మీకు ముందే కృతజ్ఞతలు చెల్లిస్తున్నాను. యేసు మిమ్మల్ని ఇంకా అధికంగా ఆశీర్వదించును గాక!
క్రీస్తు సేవలో,
ఎఫ్.బి.
సోల్సోనా, ఇల్లొకోస్ నార్టే, ఫిలిప్పైన్స్

## కాలిఫోర్నియా

పాస్టర్ టోనీ అలామో,

నాకు చదవమని అనేక క్రైస్తవ ప్రచురణలు ఇచ్చిన నా స్నేహితుని వద్ద నుండి మీ చిరునామా తెలుసుకున్నాను. అలాగే వాటిలోని ఒక దాని వెనకాల మీ చిరునామా దొరికింది. నేను దేవునిని నా హృదయంలోకి అంగీకరించాను.

నేను ఇంకా వాక్యానికి కొత్తగానే ఉన్నాను. నాకొక సమస్య ఉంది. ఒక పాత నిబంధన మరియు కొత్త నిబంధనా పరిశుద్ధ గ్రంథాన్ని సంపాదించడానికి నేను ప్రయత్నిస్తున్నాను. నాకు స్వంతంగా ఒక పరిశుద్ధ గ్రంథముతో మీరు నన్ను ఆశీర్వదించగలరని నేను ఆశిస్తున్నాను. మీ పుస్తకం 'ది మెస్సీయా' ను కూడా దయచేసి నాకు పంపండి.

మీరు, మీ సంఘము నా ప్రార్థనలలో ఎల్లప్పుడూ ఉన్నారు. మీ పరిచర్యలోని ప్రతి యొక్కరిని దేవుడు దీవించును గాక! మీ సమయం కోసం, మీ కృషి కోసం కృతజ్ఞతలు.
ఒక విశ్వాసి సహోదరుని నుండి,
డోమెనిక్ బి. — రెప్రెస, కాలిఫోర్నియా



www.alamoministries.com

## దూతలు లైంగిక సంబంధాలను కలిగి ఉంటాయా?

(3వ పేజీ నుండి)

ప్రార్థన ప్రార్థించటం ద్వారా మొదలుపెట్టండి:

**నా ప్రభువా నా దేవా, పాపియైన నా ఆత్మ మీద నీ కనికరముంచుము.[11] యేసుక్రీస్తు సజీవుడైన దేవుని కుమారుడని నేను నమ్ముచున్నాను.[12] ఆయన సిలువయందు చనిపోయి నా పూర్వపాపముల క్షమాపణ కొరకు తన ప్రశస్తమైన రక్తమును కార్చెనని నేను నమ్ముచున్నాను.[13] పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవుడు యేసును మృతులలోనుండి లేపెనని నేను నమ్ముచున్నాను,[14] మరియు ఆయన ఇప్పుడు దేవుని కుడిపార్శ్వమున కూర్చొని నా పాపపు ఒప్పుకోలును నా ప్రార్థనను ఆలకిస్తున్నారని నేను నమ్ముచున్నాను.[15] ప్రభువైన యేసూ, నేను నా హృదయ ద్వారమును తెరచి మిమ్మును ఆహ్వానిస్తున్నాను.[16] నా స్థానమైన కల్వరి సిలువలో మీరు కార్చిన ప్రశస్తమైన రక్తములో నా మురికి పాపములన్నిటిని కడిగి వేయుము.[17] ప్రభువైన యేసూ, మీరు నన్ను తృణీకరించరు; మీరు నా పాపములను క్షమించి నా ఆత్మను రక్షిస్తారు. ఏలయనగా మీ వాక్యమైన పరిశుద్ధ గ్రంథము ఇలాగ సెలవిస్తున్నదని నాకు తెలుసు.[18] మీరు నాతో సహా ఎవరినీ త్రోసివేయరని మీ వాక్యము చెప్తుంది.[19] కాబట్టి మీరు నా ప్రార్థన వినియున్నారని నాకు తెలుసు, మీరు నాకు జవాబు ఇచ్చారని నేను యెరుగుదును, నేను రక్షింపబడ్డానని యెరుగుదును.[20] ప్రభువైన యేసూ, నా ఆత్మను రక్షించినందుకు మీకు వందనములు. కనుక నేను ఇకను పాపము చేయక మీరు ఆజ్ఞాపించినట్లు నడుచుకుని మీకు నా కృతజ్ఞతలు చెల్లించుకొందును.[21]**

---

రక్షణ తరువాత, తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామములో నీటియందు పూర్తిగా మునుగుట ద్వారా బాప్తిస్మము పొందుమని యేసు చెప్పెను.[22] ఇంగ్లీష్ కింగ్ జేమ్స్ వెర్షన్ (K.J.V.) పరిశుద్ధ గ్రంథము మరియు తెలుగులో బైబిల్ సొసైటి ఆఫ్ ఇండియా ద్వారా ప్రచురించబడిన పరిశుద్ధ గ్రంథము శ్రద్ధగా చదివి మీ లాభం గురించి, యితరుల లాభం గురించి అది ఏమి చెప్తుందో అది చేయండి.[23]

తండ్రియైన దేవుడు మరియు యేసుక్రీస్తు పరిశుద్ధాత్మ ద్వారా యిప్పుడు మీలో నివశిస్తారు. మీలోని దేవుని యొక్క దైవిక స్వభావపు అధిక భాగాన్ని మీరు పొందుకునే మార్గం ఒకటుంది. దేవుని యొక్క దైవిక స్వభావం మీలో ఎంత ఎక్కువగా నివశిస్తే, రక్షణ నుండి లక్షలాదిమంది క్రైస్తవులను సులువుగా తొలగింపజేసిన శోధనలకు వ్యతిరేకంగా మీరంత ఎక్కువగా నిలబడగలరు. పరిశుద్ధాత్మలోని బాప్తిస్మము కోసం ప్రార్థించండి. పరిశుద్ధాత్మలోని బాప్తిస్మము ఎలా పొందుకోవాలో, దేవుని పరిశుద్ధ స్వభావాన్ని ఎక్కువగా పొందుకోవటానికి గూర్చిన ఉపదేశాల కోసం మా సాహిత్యాన్ని అడగండి లేదా కాల్ చేయండి. ఎందుకంటే పరిశుద్ధత లేకుండా ఎవడును ప్రభువును చూడడు (హెబ్రీయులకు 12:14).

మీ రక్షణ గురించి ఇతరులకు చెప్పవలెనని ప్రభువు కోరుచున్నారు. మీరు కూడా టోనీ అలామో పాస్టరుగారి సువార్త రచనలకు పంపిణీదారుడు కాగలరు. ఉచితముగా ఆయన రచనలు మీకు పంపించబడును. మరింత సమాచారము కొరకు ఫోన్ చెయ్యండి లేదా ఇమెయిల్ పంపండి. ఈ రచనలను మరెవరితోనైనా పంచుకోండి.

యేసయ్య ఆజ్ఞాపించినట్లు లోకమంతా రక్షింపబడవలెనంటే, దేవుని దశమభాగములను, కానుకలను నీవు దోచుకొనవద్దు. "దేవుని నుండి మనుష్యుడు దొంగిలునా? అయినా మీరు నాయొద్ద దొంగిలితిరి. దేని విషయములో మేము నీయొద్ద దొంగిలితిమని మీరందురు? పదియవ భాగమును, ప్రతిష్ఠార్పణలను ఇయ్యక దొంగిలితిరి. మీరు శాపగ్రస్తులైయున్నారు: ఈ జనులందరు నాయొద్ద దొంగిలించుచున్నారు (సమస్త లోకము). నా మందిరములో (ఆత్మలు రక్షింపబడునట్లు) ఆహారముండునట్లు (ఆత్మసంబంధమైన ఆహారము) పదియవ భాగమంతయు (ఆ 'దశమ భాగము' అనగా మీ మొత్తము ఆదాయములో పదియవ వంతు) మీరు నా మందిరపు నిధిలోనికి తీసికొనిరండి; దీనిని చేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపువాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదనని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు. మీ పంటను తినివేయు పురుగులను (సాతాను) నేను గద్దించెదను, అవి మీ భూమిపంటను నాశనము చేయవు, మీ ద్రాక్షతోటలోని పళ్ళు ముందుగానే రాలబోవని రాల్పకయుండునని సైన్యములకు అధిపతియైన యెహోవా సెలవిచ్చుచున్నాడు; అప్పుడు ఆనందకరమైన దేశములో మీరు నివసింతురు గనుక అన్యజనులందరు మిమ్మును ధన్యులందురని సైన్యములకధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు" (మలాకీ 3:8-12).

---

**11** కీర్తనలు 51:5, రోమీయులకు 3:10-12, 23 **12** మత్తయి సువార్త 26:63-64, 27:54, లూకా సువార్త 1:30-33, యోహాను సువార్త 9:35-37, రోమీయులకు 1:3-4 **13** అపొస్తలుల కార్యములు 4:12, 20:28, రోమీయులకు 3:25, 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 5:9 **14** కీర్తనలు 16:9-10, మత్తయి సువార్త 28:5-7, మార్కు సువార్త 16:9, 12, 14, యోహాను సువార్త 2:19, 21, 10:17-18, 11:25, అపొస్తలుల కార్యములు 2:24, 3:15, రోమీయులకు 8:11, 1 కొరింథీయులకు 15:3-7 **15** లూకా సువార్త 22:69, అపొస్తలుల కార్యములు 2:25-36, హెబ్రీయులకు 10:12-13 **16** 1 కొరింథీయులకు 3:16, ప్రకటన గ్రంథము 3:20 **17** ఎఫెసీయులకు 2:13-22, హెబ్రీయులకు 9:22, 13:12, 20-21; 1 యోహాను 1:7, ప్రకటన గ్రంథము 1:5, 7:14 **18** మత్తయి సువార్త 26:28, అపొస్తలుల కార్యములు 2:21, 4:12, ఎఫెసీయులకు 1:7, కొలొస్సయులకు 1:14 **19** మత్తయి సువార్త 21:22, యోహాను సువార్త 6:35, 37-40, రోమీయులకు 10:13 **20** హెబ్రీయులకు 11:6 **21** యోహాను సువార్త 5:14, 8:11, రోమీయులకు 6:4, 1 కొరింథీయులకు15:10, ప్రకటన గ్రంథము 7:14, 22:14 **22** మత్తయి సువార్త 28:18-20, యోహాను సువార్త 3:5, అపొస్తలుల కార్యములు 2:38, 19:3-5 **23** ద్వితియోపదేశకాండము 4:29, 13:4, 26:16, యెహోషువ 1:8, 22:5, 2 తిమోతి 2:15, 3:14-17, యాకోబు 1:22-25, ప్రకటన గ్రంథము 3:18

---

మీకు ఆసక్తిగలిగిన మిగతా అంశములపై రచనల కొరకుగాని మరియు ఇతర సమాచారం కొరకు గాని దయచేసి మమ్ములను సంప్రదించండి.

**Tony Alamo, World Pastor, Tony Alamo Christian Ministries Worldwide • P.O. Box 2948 • Hollywood, CA 90078 USA**

**ప్రార్థన మరియు ఇతర సమాచారం కోసం 24 గంటల ఫోన్ లైన్: (661) 252-5686 • Fax (661) 252-4362**

**www.alamoministries.com • taoffice@alamoministries.com**

నిజముగా వారి పూర్ణ హృదయముతో, ఆత్మతో, మనసుతో, బలముతో ప్రభువుని సేవించదలచినవారికి అవసరమైన వాటన్నిటితో నివసించుటకు యు ఎస్ ప్రాంతములో టోనీ అలామో క్రిస్టియన్ మినిస్ట్రీస్ వరల్డ్ వైడ్ వారు స్థానము కల్పించుదురు.

**ప్రతిరోజు సాయంత్రం 8 గంటలకు మరియు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు మరియు రాత్రి 8 గంటలకు లాస్ ఏంజలస్ ప్రాంతంలోని సంఘం వద్ద ఆరాధనలు జరుపబడును: 13136 Sierra Hwy., Santa Clarita, California 91390, (661) 251-9424**

**కాలిఫోర్నియాలోని హాలీవుడ్లో ఉన్న హాలీవుడ్ బౌల్వార్డ్ అండ్ హైలాండ్ అవెన్యూ (Hollywood Boulevard and Highland Avenue, Hollywood, California) మూల వద్ద, ప్రతిరోజు సాయంత్రం 6:30 లకు, ఆదివారాలు మధ్యాహ్నం 1:30 లకు మరియు సాయంత్రం 6:30 లకు, ఆరాధనలు జరుపు స్థలానికి వెళ్లడానికి రావడానికి ఉచిత రవాణా సౌకర్యం కలదు.**

**ప్రతి మంగళవారము న్యూయార్కు పట్టణములో రాత్రి 8 గంటలకు మరియు మిగతా ప్రాంతాలలో రాత్రి వేళలయందు ఆరాధనలు నిర్వహించబడును. మరింత సమాచారము కొరకు దయచేసి (908) 937-5723 నంబరుకు కాల్ చెయ్యండి. ప్రతి ఆరాధన తరువాత భోజనము ఏర్పాటు చేయబడును.**

**పాత నిబంధనలో క్రీస్తును 333 కంటే ఎక్కువసార్లు బయలు పరచిన ప్రవచనములు చూపించిన *The Messiah* (ది మెస్సయ్య) అనే అలామో పాస్టరుగారి పుస్తకము కోసం అడగండి.**

పాస్టర్ అలామో గారి రచనల డిస్ట్రిబ్యూటర్ గా చేరుట ద్వారా ఆత్మలను పండించు పనిలో కూలివానిగా ఉండండి.

మా రచనలు మరియు ఆడియో వర్తమానములు తపాలా ఖర్చులతో సహా ఉచితం.

వీటిని ఎవరైనా మీకు డబ్బుకి అమ్మడానికి ప్రయత్నిస్తే దయచేసి, (661) 252-5686 నంబరుకు కాల్ చెయ్యండి.

**ఈ రచనలు నిజమైన రక్షణ ప్రణాళికను మోసుకొని వెళ్తున్నవి (అపో. కార్య. 4:12). వీటిని పారవేయవద్దు, మరెవరికైనా అందించండి.**

**మీలో ఇతరదేశములలో నున్నవారిని, మీ స్వంత భాషలో తర్జుమా చెయ్యమని మిమ్ములను ప్రోత్సాహపరచుచున్నాము.**

**మీరు దీనిని తిరిగి ముద్రించినట్లయితే, దయచేసి ఈ కాపీరైటును మరియు రిజిస్ట్రేషన్ ను పొందుపర్చండి:**

© Copyright November 2015 All rights reserved World Pastor Tony Alamo ® Registered November 2015

TELUGU—VOLUME 22400—*DO ANGELS HAVE SEX?*